క్లుప్తంగా

చివర్లు తీసి నాట్లు వేయాలి

• ఏఓ తిరుపతిరావు



వరి నాట్లు వేయిస్తున్న, ఏఓ తిరుపతిరావు

పాచిపెంట: వరి నారు చివర్లు తుంచి నాట్లు వేసుకోవడం వల్ల కాండం తొలుచు పురుగును గుడ్ల దశలోనే నివారించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి కె. తిరుపతిరావు అన్నారు. మండలంలోని పాంచాలి గ్రామంలో రైతు కర్రి సత్యం పొలంలో చివర్లు తుంచి నాట్లు వేసే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. చివర్లు తుంచడం వల్ల పైరుకు గాలి ధారాళంగా తగలడం వల్ల చీడపీడల ఉధృతి తగ్గుతుందని చెప్పారు. కార్యక్రమంలో వీఏఏలు మోహనకృష్ణ, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన స్కిల్స్ ఉపాధ్యాయ శిక్షణ



మాట్లాడుతున్న, ప్రాంతీయ కన్వీనర్ అనిల్‌కుమార్

సీతానగరం: జోగింపేట గిరిజన ప్రతిభా విద్యాలయంలో ఉపాధ్యాయులు మూడు రోజుల పాటు పొందిన జీవ నైపుణ్య(లైఫ్ స్కిల్స్)ంపై పొందిన శిక్షణ తమ పాఠశాలల్లో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని మేజిక్ బస్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధి కె అనిల్ కుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం సీతానగరం మండలంలోని జోగింపేట గిరిజన ప్రతిభా విద్యాలయంలో ప్రిన్సిపాల్ ధర్మారావు అధ్యక్షతన జిల్లాలోని 50 పాఠశాలల నుంచి పాల్గొన్న పీడీ, పీఈటీ, ఏక్టివిస్టులకు మూడు రోజుల పాటు జరిగిన శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్వతీపురం మన్యం జిల్లా డీఈఓ ఎన్ ప్రేమ్ కుమార్ అధ్యక్షతన మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ సౌజన్యంతో జిల్లా రిసోర్స్ గ్రూప్ శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో పీడీలు పీఈటీలు ఎన్‌టీ నాయుడు, డీటీ గాంధీ, ఎం.శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

హర్షం

గుమ్మలక్ష్మీపురం: ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్టీ) కమిషన్ చైర్మన్‌గా డీవీజీ శంకరరావు నియామకం పట్ల పార్వతీపురం మన్యం జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు అడ్డాకుల చిన్నారావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన గుమ్మలక్ష్మీపురంలో విలేకర్లతో మాట్లాడారు. విద్యాధికుడిగా, మాజీ పార్లమెంట్ సభ్యుడిగా, గిరిజన ప్రాంతాల్లో సమస్యలపై పూర్తి అవగాహన గల ప్రొఫెసర్ శంకరరావును సీఎం జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించడం ద్వారా మరోమారు గిరిజనుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. సామాజిక న్యాయం కల్పించడంలో సీఎం జగన్ తనకు తానే సాటి అని పై నియామకాన్ని బట్టి రుజువైందని చిన్నారావు పేర్కొన్నారు.

గ్రామకంఠాలపై శాశ్వత హక్కు

రేగిడి: గ్రామాల్లోని గ్రామకంఠం స్థలాలకు సంబంధించి, శాశ్వత హక్కు కల్పిస్తూ ప్రాపర్టీ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తహసీల్దార్ టి.కల్యాణ చక్రవర్తి తెలిపారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా మండలంలోని ఉప్పర్నాయుడువలస గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ప్రతీ గ్రామంలో సర్వే సిబ్బంది రెవెన్యూ రికార్డుల ప్రకారం స్థలాలు గుర్తించి, ఆ స్థలాలకు సంబంధించిన యజమానులకు భూ హక్కు పత్రాలు అందించడం జరుగుతోందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.గోవిందరావు, ఎంపీటీసీ వి.అప్పలనాయుడు, సర్వే డీటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

10 మద్యంసీసాలు స్వాధీనం

సంతకవిటి: మండలంలోని గుళ్లసీతారాంపురంలో అక్రమంగా తరలిస్తున్న 10 మద్యంసీసాలను పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి, ఖండ్యాం గ్రామానికి చెందిన గుటివాడ సత్యంను అదుపులోకి తీసుకుని, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ బుడుమూరు లోకేశ్వరరావు తెలిపారు.

యువతకు వాలీబాల్ కిట్ల అందజేత



వాలీబాల్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కళావతి

సీతంపేట: మండలంలోని కొంజరుగూడ గిరిజన యువతకు వాలీబాల్ కిట్లను పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం సమయాల్లో వాలీబాల్ ఆడుతూ ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అలాగే వివిధ ప్రాంతాల్లో జరిగే పోటీలకు కూడా హాజరై విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమం..
జగనన్న సురక్ష లక్ష్యం



డీకే పట్టణంలో మాట్లాడుతున్న, ఎమ్మెల్యే జోగారావు

• ఎమ్మెల్యే అలజంగి జోగారావు



బలిజిపేట: పెదపెంకిలో లబ్ధిదారుకు బుక్‌లెట్ అందించి వివరిస్తున్న, ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: అర్హులకు సంక్షేమ పథకాలను అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల శంఖావీధి, రాజుగారికోట-బొగ్గుల వీధి సచివాలయాల పరిధిలో గల 23, 23, 25, 26, 27, 28 – 29 వార్డులకు, మండలంలోని డోకిశల, డీకేపట్టణాలకు చెందిన లబ్ధిదారులు సుమారు 1500 మందికి జగనన్న సురక్ష క్యాంప్ ద్వారా మంజూరైన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీశ్వరి, వైస్‌చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఎక్స్ వైస్ చైర్మన్ బెలగాం జయబాబు, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీలు సిద్ధా జగన్నాథ రావు, బంకురు రవికుమార్, తహసీల్దార్ ఒ.శివన్నారాయణ, ఎంపీడీఓ ఎస్.రమేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక వార్డుల కౌన్సిలర్ సభ్యులు మంత్రి ఉమామహేశ్వరి, మజ్జి శేఖర్, నిమ్మకాయల సుధీర్, ఆర్ బంగారు నాయుడు, వై త్రినాథ, బొడ్డి శంకరరావు, ఎస్.లావణ్య, జేసీఎస్ కన్వీనర్ జి.మాధవరావు మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అబద్ధపు హామీల ఘనత చంద్రబాబుదే

బలిజిపేట: ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదని, అబద్ధపు హామీల ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే జోగారావు హితవు పలికారు. బలిజిపేట మండలంలోని పెదపెంకిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాటప్రకారం సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని, చెప్పనవి కూడా కొన్నింటిని చేస్తున్నారని ప్రజలు గుర్తించాలని కోరారు. గతంలో చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతమేర అమలు పరిచారని ప్రశ్నించారు. ప్రజలందరికీ సంక్షేమాన్ని పంచిపెట్టాలనే లక్ష్యంతో జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తుంటే ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.పాపారావు, ఎంపీపీ జి.నాగమణి, మండల ఉపాధ్యక్షుడు సాయిరాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, జి.జగన్, శ్రీనివాసరావు, సీహెచ్.సత్యంనాయుడు, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గంగయ్య, సర్పంచ్‌లు కె.మోహనరావు, సుందరరావు, ఎంపీటీసీలు రామకృష్ణనాయుడు, జి.సత్యంనాయుడు, వి.గురురాజు, జాన్, రమణ, కె.వెంకటరమణ, పోలినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంటల పరిశీలన



ప్రకృతి వ్యవసాయ పంటలు పరిశీలించిన రీజనల్ అధికారి కె.ప్రకాశ్

పార్వతీపురంటౌన్: మండలంలోని ఎమ్మార్‌నగరం, బాలగుడబ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేపట్టిన నవధాన్యాల సాగును ప్రకృతి వ్యవసాయ శాఖ రీజనల్ అధికారి కె.ప్రకాశ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించిన రైతులకు ఎస్2ఎస్ కిట్లు తయారు చేసి సకాలంలో అందజేయాలని, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతుభరోసా కేంద్రం ద్వారా ప్రకృతి వ్యవసాయ విస్తరణ జరగాలని అభిప్రాయ పడ్డారు. ప్రతి వీఓకు ఒక ఎన్పీఎం (ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రం) షాపు ఉండాలని, కషాయాలు, ద్రావణాలు రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ మంతిని మానస, ఐసీఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.

నెలలో రెండుసార్లు వైద్య శిబిరాలు

• డీఎంఅండ్‌హెచ్‌ఓ బి.జగన్నాథరావు



వైద్య శిభిరాన్ని పరిశీలిస్తున్న, డీఎంహెచ్‌ఓ జగన్నాథ రావు

పార్వతీపురంటౌన్: ప్రతి గ్రామంలో నెలలో రెండు సార్లు ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని డీఎంహెచ్‌ఓ బి.జగన్నాథరావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని వెంకంపేట గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్యశిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రతి నెలా రెండుసార్లు నిర్వహించే వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహించే ఈ వైద్యశిబిరంలో వైద్యపరీక్షలను నిర్వహిస్తున్నామని, పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉన్నాయని, రోగికి అవసరమైన మేరకు మందులను అందజేస్తున్నామన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ విధానానికి మంచిస్పందన లభిస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సీహెచ్‌ఓలు, 104 సిబ్బంది, డేటాఎంట్రీ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

మిషన్ ఇంద్రధనుష్ సర్వే వేగవంతం



ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న, డీఐఓ జగన్‌మోహన్‌రావు

• డీఐఓ డాక్టర్ జగన్‌మోహన్‌రావు

పార్వతీపురంటౌన్: మిషన్ ఇంద్ర ధనుష్ సర్వే వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డీఐఓ) డాక్టర్ టి. జగన్‌మోహన్‌రావు కోరారు. ఈ మేరకు ఆయన పట్టణంలోని 19 వ వార్డులో వైద్యసిబ్బంది నిర్వహించిన ఇంటింటి సర్వేను బుధవారం పర్యవేక్షించారు. ఈ సర్వేలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణులకు సకాలంలో అన్ని టీకాలు వేశారా? ఎవరైనా డ్రాపౌట్స్, లెఫ్ట్‌ఔట్స్ ఉన్నారా గుర్తించాలని, సచివాలయాల వారీగా వారి పరిధిలో ఉన్న మొత్తం ఇళ్లను సర్వే చేసి త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతిరోజూ ఎన్ని ఇళ్లను సర్వే చేశారు, టీకా వేయని వారిని ఎవరినైనా గుర్తించారా తదితర నివేదికలను ప్రతిరోజూ జిల్లా కార్యాలయానికి ఆన్‌లైన్‌లో పంపాలని, వాటికి సంబంధించి మైక్రో ఏక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. టీకా కార్యక్రమం మరింత సమగ్రంగా నిర్వహించి తట్టు, రుబెల్లా వ్యాధులను పూర్తి స్థాయిలో నిర్మూలించడం ఈ మిషన్ ఇంద్రధనుష్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. అదేవిధంగా 18,19 వార్డులకు చెందిన అంగన్వాడీ కేంద్రంలో వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని డీఐఓ జగన్‌మోహన్‌రావు పరిశీలించారు. టీకా కార్డులు, రికార్డులు పరిశీలించారు. అక్కడ పిల్లల తల్లులతో మాట్లాడి ఆరోగ్య పరిశీలన చేసి, తగు జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, ఏఎన్ఎం ఉమామహేశ్వరి, అంగన్వాడీ సిబ్బంది జ్యోతి, కుమారి, ఆశ కార్యకర్త తదితరులున్నారు.

సస్యరక్షణ చర్యలతో మంచి దిగుబడులు



పొలంబడిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న, ఏడీఏ రత్నకుమారి

వీరఘట్టం: పంటల యాజమాన్య పద్ధతులు పాటించడంతో పాటు సస్యరక్షణ చర్యలు చేపడితే పంటల దిగుబడి బాగుంటుందని వ్యవసాయ శాఖ ఏడీఈ రత్నకుమారి రైతులకు సూచించారు. తెట్టంగిలో బుధవారం నిర్వహించిన పొలం బడి కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించారు. నారుమడులు సిద్ధం చేయడం, ఉబాలు వేయడం, అనంతరం పంటలో కలుపు తీయడం, ఎరువుల వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో జె.సౌజన్య, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



రైతు శిక్షణలో పాల్గొన్న ప్రకృతి వ్యవసాయం రాష్ట్ర పరిశీలకుడు హేమసుందర్

వీరఘట్టం: ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండించడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయం రాష్ట్ర రీజనల్ టెరిటోరియల్ ఆఫీసర్ హేమసుందర్ అన్నారు. చలివేంద్రి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. జీవామృతం, ఘనామృతం తయారీ విధానం, వీటిని పంటల్లో ఏ విధంగా వినియోగించాలి తదితర అంశాలను వివరించారు. ప్రస్తుతం ఈ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా చేస్తున్న నవధాన్యాల సాగును పరిశీలించారు. పంటలు బాగా ఉండడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖరావు, స్టేట్ టీం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

గిరిజన యువకుడిపై దాడి శోచనీయం

సీతంపేట: ఒంగోలులో మోత నవీన్ అనే గిరిజన యువకుడిపై దాడి ఘటన సిగ్గుచేటని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జె.శ్రీరాములు, సాయి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తొమ్మిది మంది దుండగులు గిరిజన యువకుడిపై మూత్రం పోసి దాడి చేయడం సభ్యసమాజం తలదించుకునేలా ఉందని పేర్కొన్నారు. దీన్ని తమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు.

జగనన్న పాలనలో రైతే రారాజు

• వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్



రైతులకు విత్తనాలు అందిస్తున్న, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, ఏఓ అనురాధ పండా, తదితరులు

సాలూరు:

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి హయాంలో రైతు రారాజుగా వెలుగొందుతున్నాడని వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ అన్నారు. మండలంలోని ఆర్‌బీకేల ద్వారా రాగి, కొర్ర, కంది విత్తనాలను బుధవారం పంపిణీ చేశారు. గాదెవలస ఆర్‌బీకేలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, జగనన్న పాలనలో వ్యవసాయం పండగగా మారిందన్నారు. ఆర్‌బీకేలు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు.

మామిడిపల్లిలో వైఎస్సార్ పొలంబడి..

మండలంలో మామిడిపల్లిలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని ఏఓ అనురాధ పండా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సాగుకు సంబంధించిన సూచనలు, సలహాలు వివరించారు.

అభివృద్ధి పనులపై సమీక్ష



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

సాలూరు: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం స్థానిక డిప్యూటీ సీఎం కార్యాలయంలో సుమారు 25 శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖలవారీగా మంజూరైన పనులు, వాటి ప్రగతి, యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సిన పనులు, తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం డిప్యూటీ సీఎం రాజన్నదొర మాట్లాడుతూ, ఈ నెల 25న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ జిల్లాకు వస్తున్న నేపథ్యంలో సాలూరు నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి పనులపై సమీక్ష జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 175 నియోజకవర్గాల్లో కూడా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 17న తాను అనకాపల్లి జిల్లాకు సంబంధించి మాడుగుల నియోజకవర్గంలో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. పనులకు సంబంధించిన పూర్తి సమాచారం సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు వర్తించని వారిని గుర్తించి న్యాయం చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

నాట్లు వేసే వేళ మెలకువలు పాటించాలి



విత్తనోత్పత్తి పొలంలో పొలంబడి నిర్వహిస్తున్న, డీఆర్సీ ఏడీఏ శారద

సీతానగరం: ఖరీఫ్ సీజన్‌లో వరి నాట్లు వేసినప్పటి నుంచి రైతులు మెలకువలు పాటించాలని డీఆర్సీ ఏడీఏ శారద సూచించారు. మండలంలోని ఏగోటివలస గ్రామంలో ఏఓ ఎస్.అవినాష్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా రైతు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనాలు కట్టే పొలంలో సరైన విత్తన యాజమాన్య పద్ధతులు పాటించాలని చెప్పారు. విత్తనాలు విత్తే సమయంలో విత్తన శుద్ధి సుడోమోనాస్ 10గ్రాములు ఒక కేజీ విత్తనానికి కలిపి వేయడం వల్ల తొలిదశలో ఆశించే తెగులు, పురుగుల బారిన పడకుండా ఉంటుందన్నారు. పంటదమ్ము చేసిన మడులలో వరినాట్లు వేసే సమయంలో 2–3 మొనలు ఒక కుదురు చొప్పున చ.మీకి 33 కుదుళ్లు వచ్చేవిధంగా నాటుకోవడం వల్ల మొక్కలకు గాలి,వెలుతురు బాగా తగిలి అధిక దిగుబడికి దోహద పడుతుందన్నారు. ఎరువుల యాజమాన్యంలో భాగంగా మొదటి విడతలో యూరియా, డీఏపీ, పొటాష్ రెండో విడతలో యూరియా మూడవ విడతలో పొటాష్, యూరియా వేసుకోవాలని సూచించారు. ఏఓ ఎస్ అవినాష్ మాట్లాడుతూ గ్రామీణ విత్తనోత్పత్తి పథకం(ఎస్‌వీపీ) పథకం కింద ఫౌండేషన్ విత్తనం పంపిణీ చేశామని వాటిని 3 కాలాల వరకు విత్తనం కోసం ఉపయోగించుకోవచ్చునని వివరించారు. అదే విధంగా నాట్లు వేసే సమయంలో ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ చొప్పున కాలిబాటలు తీసుకోవాలని తెలియచేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఏగోటివలస సర్పంచ్ యు.రాధాకృష్ణ ఆధ్వర్యంలో వ్యవసాయాధికారులు రైతులకు కందివిత్తనాలు అందజేశారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం



మాట్లాడుతున్న ఇన్‌చార్జి హెచ్‌ఎం సోమశేఖరరావు

సీతానగరం: ఉద్యోగులకు బదిలీ, పదోన్నతి సహజమే అయినా విధి నిర్వహణలో ఉండగా వారు చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉండిపోతాయని ఇన్‌చార్జి హెచ్‌ఎం సోమశేఖర్‌రావు అన్నారు. ఈ మేరకు సీతానగరం ఉన్నత పాఠశాలలో సుదీర్ఘ కాలం ఉపాధ్యాయులుగా సేవలందించి బదిలీపై వెళ్తున్న వారికి బుధవారం సన్మాన సభజరిగింది. ఈ సందర్భంగా ఇన్‌చార్జి హెచ్‌ఎం సోమశేఖరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎక్కడికి బదిలీపై వెళ్లినా ఇక్కడి విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు వచ్చే విధంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న వి.గోపాలనాయుడు, వి.తవిటినాయుడు, వై.రామినాయుడు,బి దుర్గాప్రసాద్, ఆర్.రాంబాబులను విద్యార్థుల సమక్షంలో సహచర ఉపాధ్యాయులు జగన్ రామారావు, నాగరాజు,పైడిరాజు, శంకరరావు, శ్రీనివాసరావు, రేణుక ,సుభద్ర, పద్మ, ఈశ్వరరావు, హరిమిత్రా శాలువాలతో సత్కరించి సన్మానించారు.

మొక్కలు నాటడానికి అదును ఇదే



మాట్లాడుతున్న ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ భాను

సీతానగరం: ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో మొక్కలు నాటడానికి వాతావరణం అనుకూలించడంతో ఉపాధిహామీ పథకం ద్వారా మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఏపీఓ భాను, జేఈ కృష్ణ సూచించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పథకం అధికార సిబ్బందితో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రభుత్వ చెరువు గట్లపైన, సాగునీటి కాలువ గట్లపైన, పాఠశాల ప్రాంగణాల్లో ప్రజలకు నీడనిచ్చే మొక్కలు నాటడానికి సిద్ధం చేయాలని సూచించారు. సన్నకారు రైతులకు సంబంధించిన భూములలో ఫలసాయాన్నిచ్చే మొక్కలు నాటాలని చెప్పారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన (పోడు) భూముల్లో ఆదాయ వనరులు కలిగిన ఫల జాతి మొక్కలు రైతులు వేయాలని సూచించారు. క్షేత్ర సహాయకులు లబ్ధిదారులను ఎంపిక చేసిన వెంటనే వారికి అనుకూలంగా ఉన్న మొక్కలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

పాలకొండ రూరల్: మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు సంభవించడంతో పాటు ప్రాణాపాయం ఉందని ఎస్ఐ బి.శివప్రసాద్ అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాలకొండ - సీతంపేట, వీరఘట్టం, విశాఖపట్నం మార్గాలలో వాహన తనిఖీలతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. అనుమానమున్న వాహనదారులను బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు చేశారు. నిర్ధారణ అయిన వారిపై కేసులు నమోదు చేశారు. వాహన ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని వారికి అపరాధ రుసుం విధించారు.